# సినీతారలతో పోల్చే భర్తకు భార్యచెప్పిన గుణపాఠం?

## హాట్ స్టోరీ




ఊ.....ఆ.....హబ్బా అంటూ ప్రక్కింట్లోంచి వస్తున్న వేడి నిట్టూర్పులకు మల్లిక మనసు భగభగ మండిపోయింది.

"ఛీ...ఛీ .....బరితెగించిన వాళ్ళు. అసలు వాళ్ళకు సిగ్గుండదనుకుంటా. అలా మనకు వినపడేలా ఆ వేడి నిట్టూర్పులెందుకు!"

"సర్లేవోయ్, నీకెలాగూ రొమాన్స్ చేతకాదు. అలా ఎదుటి వాళ్ళ రొమాన్స్ చూసి ఎందుకేడుస్తున్నావ్!"

"ఊ" అంటూ మూతి మూడు వంకర్లు తిప్పిలోనికి వెళ్ళిపోయింది.

కానీ వినోద్ మనసే అదోలా అయిపోయింది. పెళ్ళయి నెలరోజులైనా భార్య 'టచ్ మీ నాట్' ప్రవర్తన అర్థం కావట్లేదు. ! ప్రక్కింటివాళ్ళ వేడి నిట్టూర్పులు వినడమేగానీ తనెప్పుడు వేడి నిట్టూర్పులు విడుస్తాడో గదా!

"ఏమిటమ్మా మల్లికా రాత్రంతా నిద్ర లేదా ఏమిటి. కళ్ళు అలా ఎర్రగా ఉన్నాయి. అలా అడగడంలో ఏదో పసిగట్టానన్న భావాన్ని పెదిమల మీదకు తెచ్చుకుంటూ అడుగుతున్న సుగాత్రి మీద పీకల వరకూ కోపం వచ్చింది.

"అసలు నిద్రలేనిది నీకు" అంటూ లోపలగా మనసులో తిట్టుకుని "ఆ ఏం లేదక్కా తలనొప్పిగా ఉంటేనూ".....

"తల్నొప్పా ......ఒంటినొప్పులా"..... అంటూ మరీ బరితెగించి అడుగుతున్న సుగాత్రిని మనసులో తిట్టుకుంటూ లేని సిగ్గునటించి లోపలికి వెళ్ళిపోయింది. బయటపడ్డం ఇష్టంలేక.



"ఏమండోయ్ పల్లవిగారూ! ఓసారిలా వస్తారా!....

"ఛీ....ఏమిటండీ మీరు మరీను అంటూ భర్తను ముద్దుగా విసుక్కుంది.

"అబ్బ....అలా విసుక్కున్నా ఎంతందంగా ఉన్నావో! ఏదీ ఓసారి అటు తిరుగు" అంటూ జడలో మల్లెలు తురిమి అచ్చు భా"రతి"లా వున్నావోయ్ అన్నట్లు

ఈరోజు శివరాత్రేగా!

"కాదు కుంభకర్ణుని రాత్రి" అంటూ కోపంగా వెళ్ళిపోయింది.

అంతలోకే బాగుండి అంతలోకే కోపం ఎందుకొస్తుందో భార్య ప్రవర్తనలో అర్థంగా నిది ఇదొక్కటే.

ప్రక్కింట్లో పళ్ళెం క్రింద పడ్డచప్పుడు. మల్లిక ఆనందానికి అవధుల్లేవ్. సుగాత్రి, భాస్కర్లు పోట్లాడుకుంటున్నారేమో! భాస్కర్ గురించి ఎప్పుడూ గొప్పలు చెపుతుంది గా! ఈ రోజు మెత్తగా తన్నుంటాడు. అయినా నా పిచ్చిగానీ మొగుడు తన్నినా తన్నాడనొ ఎందుకు చెపుతుంది. ముద్దెట్టుకున్నాడని చెపుతుంది గాని!

ఆ ఇంట్లోంచి వినిపిస్తున్న మాటలు వినకూడదనుకుంటూనే చెవులు రిక్కించింది.

భాస్కర్ అడుగుతున్నాడు.

"ఈ రోజు ఏ వారం".......

"మరేనండీ ఆదివారం".......సుగాత్రి జవాబు.

"ఆదివారం అంగూర్ సెక్సని తెలీదా.. ..ఆపిల్స్ తెచ్చావెందుకు.

అబ్బబ్బా ....ఏంటండీ మీరు మరీనూ....ఆదివారం అంగూర్ సెక్సు...సోమవారం ఆపిల్స్ సెక్సూ...మంగళవారం ఆరేంజిల సెక్సూ...బుధవారం బత్తాయిల సెక్సూ.... ఇహ నా వల్లకాదు బాబు కాలం కాని కాలంలోని పళ్ళు తెప్పించమంటే నేనెక్కడ్నించి తెప్పించనూ.....

"అదికాదు సుగాత్రీ.....అంగూర్ సెక్సయితే బాగుంటుందని ఎందుకంటే అవి తింటుంటే పెదవులు తడి....తడి అనికోరిక ఇంకా......

"ఏయ్ ఇప్పటికే భరించలేను ఇంకానా" అంటూ కళ్ళు మూసుకుని వెనక్కి వాలిపోయింది. ఆహ్వానానికి నాందిగా చాటు నుంచి వింటున్న మల్లిక మనసు భారంగా మూలిగింది.

"మల్లికా ఈ రోజు నేను ఊరికి వెళ్తున్నానమ్మా". "అదేంటక్కా ఒక్కదానివే వెళుతున్నావా"?

ఏం చేయనూ. మా చెల్లెలికి పెళ్ళి చూపులట. రమ్మని ఉత్తరం రాసింది మా అమ్మ.

మరైతే భాస్కర్‌గారు ఒక్కరే".....

"ఏయ్......నీ శ్లేష నాకర్థమైందిగాని.... అయినా ఒక్కరే ఎందుకుంటారూ. మేము అర్ధనారీశ్వరులం అయితేనూ నాలో వారువారిలో నేను ఉన్నప్పుడు ఒక్కరే ఎలాగవుతారోయ్? వారు ఇక్కడున్నా నాతోనే ఉన్నట్టు అర్థమైందా.

నవ్వి ఊరుకుంది మల్లిక.

సుగాత్రి ఊరెళ్ళిపోయింది.

ఆ రాత్రి సుగాత్రి ఇంట్లో నుండి ఊ......ఆ.....అబ్బా అంటూ వేడి నిట్టూర్పులు వినిపిస్తుంటే మల్లికకు తెగ ఆశ్చర్యమేసింది. సుగాత్రి ఊరెళ్ళింది కదా! మరి భాస్కర్‌గారు ఎవరితోనైనా.....

మేము అర్ధనారీశ్వరులం, మేము అర్ధనారీశ్వరులం అంటూ పెద్ద గొప్పలు చెప్పిందిగా! సుగాత్రికి ఈ విషయం చెప్పాలి. అప్పుడు మొహం ఎలా మాడిపోతుందో చూడాలి.

భార్య ఇంట్లో లేకపోతే బజారుదాని వెంట పడటం ఇలాంటి మగాళ్ళకు అలవాటు కాబోలు.

. . . . .

తెల్లవారి టీ తీసుకెళ్ళి భాస్కర్‌గారింటి తలుపు తట్టబోయి లోపల్నించి ఏవో మాటలు వినిపిస్తుండడంతో ఆగిపోయింది మల్లిక.

“అబ్బ....వదలండీ.....”

“ఉహూ వదలను....

“అబ్బ వదలమంటుంటే......

“ఎందుకమ్మా వదలాలి......

“అయ్యో.....నా చీర మొత్తం”.....

“ఊ నీ చీర మొత్తం నా చేతిలోకి ఊడొచ్చింది అంతేగా”....

“ఛీ పొండి”......

“పొండి కాదు రండి అనాలి”......

ఇదే మంచి సమయం ఇప్పుడు తలుపు తట్టితే అయ్యగారి బండారం బయటపడుతుంది అనుకుంటూ తలుపుతట్టింది. లోపల మాటలు ఆగిపోయాయి.

తలుపు తీసిన భాస్కర్ కంగారుగా చేతిలో నుండి కప్పులాక్కుని గభాల్న తలుపేసుకున్నాడు.

ఇదేం సంస్కారం. ఛీ.....ఛీ అనుకుంటూ వెనుదిరిగింది మల్లిక.

ఆ మరుసటి రోజు సుగాత్రి వచ్చింది.

“థాంక్స్ ...మల్లికా...మీ అన్నయ్యకు రోజూ బెడ్‌టీ తాగడం అలవాటు. బెడ్ టీ తాగకపోతే ఆ రోజంతా వారి మూడ్ బాగోదట.

“అక్కా నీకో విషయం చెప్పనా”!


“ఏమిటి”....

“నీవు లేనప్పుడు మీ ఇంట్లో” అంటూ తాను విన్నదంతా చెప్పింది.

కానీ మల్లిక ఊహించినట్లు సుగాత్రి మొహం మాడిపోలేదు. పైగా పక పకామని ఒకటే నవ్వు....

“ఏంటక్కా అలా నవ్వుతున్నావ్”......

## శబ్ద గ్రాహి



కేవలం కాంటాక్టు లెన్స్ అంత పరిమాణంలో ఉండే అతి చిన్న హియరింగ్ ఎయిడ్‌ను... కాలిఫోర్నియా ఇయర్ ఇన్‌స్టిట్యూట్ వారు కనుగొన్నారు. జస్ట్ ఒక డ్రాప్ మినరల్ ఆయిల్‌తో ఈ సాధనాన్ని ఇయర్ డ్రమ్‌కు అతికిస్తే చాలు, అతి చిన్న శబ్దం కూడా వినిపించేస్తుంది.

—టి.ఎస్. (సికింద్రాబాద్)

''నాతో రా'' అంటూ మల్లికను వాళ్ళింట్లోకి లాక్కెళ్ళి టేప్‌రికార్డ్ ఆన్ చేసింది. ఇందాక తాను విన్న మాటలే వినబడుతుంటే ఆశ్చర్యపోయింది.

సుగాత్రి చెప్పుకొచ్చింది. తాను లేనప్పుడల్లా అలా రాత్రింబవళ్ళు దిండులో, టేప్‌రికార్డ్‌తో కాలక్షేపం చేస్తాడని....

మల్లిక సిగ్గుతో తలదించుకుంది.

''అవును గానీ మల్లికా! ఎప్పుడూ మీరిద్దరు ఉత్సాహంగా కనిపించరేం. ఏదైనా ప్రాబ్లమా. క్రొత్తగా పెళ్ళయిన జంట ఇలా చప్పగా ఉన్నారేంటి. స్నేహితురాలిగా కాకపోయినా అక్కలా సహాయం చేస్తాను. నీ ప్రాబ్లమేమిటో చెప్పు.

''అదేమిటోనక్కా! నన్ను దగ్గర తీసుకున్నప్పుడల్లా నీ కళ్ళు సిల్క్‌స్మితలా, నీ నడుము శ్రీదేవిలా, నీ ముక్కు భానుప్రియలా, నీ మెడ విజయశాంతిలా నీ పెదిమలు సావిత్రిలా, నీ హైటు జయసుధలా''.......

''కానీ అక్కా వారు నన్ను నన్నులా ప్రేమించాలిగాని ఇలా వీళ్ళందరితో పోల్చితేనే బాధగా ఉంది. అందుకే మా ఇద్దరికీ..... ఇంతవరకూ''....

''అయితే ఓ పనిచేయ్. ఈ రాత్రికే'' అంటూ చెవిలో గుసగుసగా ఏదో చెప్పింది.

''మల్లికా త్వరగా రావాలి''.........

''ఏమిటండీ అంతతొందర''.........

''నీ కోసం ఏమి తెచ్చానో చూడు''.....

''ఏమిటే.....అమ్మో చీరే చాలా బాగుందండీ .

''అయితే ఇప్పుడే కట్టుకుని రావాలి''.... ...

''ఓ....కే....డియర్ '' అంటూ బుగ్గన చిటికేసి తుర్రుమంది.

చీర కట్టుకుని వచ్చిన భార్యను చూసి... ..''అబ్బ అచ్చు మీనాక్షీశేషాద్రిలా వున్నావ్. ''

అంతే మల్లిక మనసంతా అదోలా అయిపోయింది.

ప్చ్.....ఈ పోల్చడం ఎందుకో.....మళ్ళీ అంతలోకే సర్దుకుని ''ఏమండీ.....మీరు ....మీరు.....''

ప్రేమను ఒలకబోస్తున్న భార్యను చూసి ఇదంతా చీర మహిమే అనుకున్నాడు.

''ఓహ్‌గాడ్'' మిమ్మల్ని నేనెప్పుడూ పరిశీలించలేదు గానీ....మీరు ఇంత అందంగా ఉంటారా! అబ్బ అచ్చు సల్మాన్‌ఖాన్‌లా ఉన్నారండీ!''

''అమ్మో మీ ఛాతీ వెడల్పుగా, విశాలంగా చిరంజీవి ఛాతీలా వుందండి. ఆ ఛాతీమీద తలఆన్చి పడుకుంటే''....తన్మయత్వంతో అంది మల్లిక అంతటితో ఆగలేదు.....

''ఆ భుజాలు చూశారా'' మోహన్‌బాబు భుజాల్లా ఎంత బాగున్నాయో! ఆ కళ్ళయితే కమల్‌హాసన్ కళ్ళలా మైకం తెప్పిస్తున్నాయండీ!

ఆ ముక్కు సంజయ్‌దత్ ముక్కులా ఎంత బావుందో! కసుక్కున కొరికేయాలనిపిస్తోంది. అమ్మో మీ చెంపలు హరీష్ చెంపల్లా ఉన్నాయి. ముద్దెట్టుకోవాలనిపిస్తుం

దండీ''!.....

భార్య వాక్ ప్రవాహానికి అడ్డుపడుతూ చెంప ఛెళ్ళుమనిపించాడు. భార్య తనను కౌగిలించుకుంటూ పరాయి మగాళ్ళను ఊహించుకుంటుంటే సహిస్తాడామరి.

''ఏ! మీరు శ్రీదేవిని, భానుప్రియని, మీనాక్షీశేషాద్రిని ఊహించుకుంటుంటే నాకు మాత్రం కోపం రాదా!

''అయ్యామ్...సారీ....మల్లికా! నీవెప్పుడూ మల్లికవే—నా మల్లికవు''.....

''అన్నట్లు ఈ రోజు కుంభకర్ణుని రాత్రి కాదుగా''

''కాదు శివరాత్రి అంటూ మత్తుగా భర్త కౌగిలిలో వాలిపోయింది.

వాళ్ళిద్దర్నీ ఏకాంతంలో వదిలేసి నెలవంక తప్పుకున్నాడు.

*

